రాగం :　　తాళం :　　గానం :
రచన : వి. శశికళా స్వామి　　సంగీతం : కె. రామాచారి

# 79. చందమామ

ప ||　చందమామ రావే కొత్త కొత్త సంబగాలు తేవే
కొత్త వత్సరానికి స్వాగతమంటూ
సరికొత్త ప్రపంచంలో అడుగిడదాము
గుడ్ బై టు ఓల్డ్ ఇయర్ వెల్‌కమ్ టు న్యూ ఇయర్చ　|| చందమామ ||

చ || 1　నీలాగే చల్లనైన దేశం మా అమ్మలాంటిదీ భారతదేశం
కొత్త కొత్త ఆశలకు జీవంపోసీ ప్రగతివైపు పయనిద్దాము ఇండియా గ్రేట్ ఇండియా　|| చందమామ ||

చ || 2　నీ వెన్నెల జగతినింపు కాంతి మా భరతమాత జగతి నింపు శాంతి
కాంతి పథంలో భవితకు బాటలు వేసీ　శాంతి పథంలో విశ్వశాంతిని కోరి
మనమంతా కలసి సాగుదాం ఇండియా గ్రేట్ ఇండియా　|| చందమామ ||